విశాలాంధ్ర కృష్ణా జిల్లా

మరింత సేవలు అందించాలి

విశాలాంధ్ర-అవనిగడ్డ : ప్రభుత్వ ఉద్యోగాలలో ఉంటూ మరిన్ని సేవలు అందించాలని తహశీల్దార్ ఎల్.వి శివరామ కృష్ణ అన్నారు. 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా గురువారం మచిలీపట్నంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను అందుకున్న రెవెన్యూ సిబ్బందిని శుక్రవారం రెవెన్యూ కార్యాలయంలో శివరామ కృష్ణ ఆధ్వర్యంలో పూలమాలలతో సత్కరించి మాట్లాడారు. రెవెన్యూ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కేశవి, 3వ సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న భోగాది చాందిని లత శివరామకృష్ణ విధి నిర్వాహణలో ప్రజలకు అందుబాటులో ఉంటూ సత్వర సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందటమే గర్వకారణం అన్నారు.

అధికారులకు ప్రశంస పత్రాలు

విశాలాంధ్ర-బంటుమిల్లి : మండలంలో వివిధ ప్రభుత్వ శాఖలో పనిచేస్తూ ఉత్తమ ప్రభుత్వ సేవలు అందించిన అధికారులకు జిల్లా కలెక్టర్ రంజిత్ బాష ప్రశంస పత్రాలను అందించారు. 74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని కృష్ణజిల్లా హెడ్ క్వార్టర్స్ మచిలీపట్నంలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో వీరు ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ప్రశంస పత్రాలు అందుకున్న వారిలో మండల విద్యుత్ శాఖ ఏఈ ఎం రవికుమార్, పంచాయతీరాజ్ ఏఈ.ఏ చంద్రశేఖర్, బంటుమిల్లి ఒకటవ గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ రిజ్వాన్ తదితరులకు ఉత్తమ అధికారులుగా ప్రశంస పత్రాలు జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్నారు.

ఉత్తమ అవార్డు గ్రహీతలకు సన్మానం

విశాలాంధ్ర-పెదపారుపూడి : తహసీల్దారుగా చేస్తున్న వరికూటి నాగభూషణంకు, అదే కార్యాలయంలో పనిచేస్తున్న అసిస్టెంట్ స్టాటికల్ అధికారి రత్నారావుకు స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో విఆర్ఓ సంఘం మండల అధ్యక్షుడు చాట్ల అజయ్ కుమార్ ఆధ్వర్యంలో శాలువాలు, పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో, ఘన సన్మానం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేపు రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం కూచిపూడి-పెదపూడి వర్తక సంఘ కళ్యాణ మండపం (పెదసనగలు రోడ్డు) లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మొవ మండల శాఖ చైర్మన్ బెల్లంకొండ వెంకటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కూచిపూడి ఎంపీ ఎలిమెంటరీ పాఠశాల విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు (ఎల్.ఎఫ్) కాశీభొట్ల నారాయణమూర్తి సహకారంతో మచిలీపట్నంకి చెందిన నాగమణి రెటీనా ఇనిస్టిట్యూట్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ వైద్యనిపుణులు డాక్టర్ పవన్ కుమార్ గొరిపర్తి వైద్యబృందంచే పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేస్తామని చెప్పారు. అలాగే డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ, ఈ. హెచ్. ఎస్. పథకం ద్వారా ప్రత్యేక చికిత్సలు ఆపరేషన్లు కూడావారు చేస్తారని పేర్కొంటూ ఈ అవకాశాన్ని అవసరమైన వారు వినియోగించుకోవాలని కోరారు.

అనధికార లే-అవుట్లను తొలగింపు

విశాలాంధ్ర-పమిడిముక్కల : మండల పరిధిలోని గురజాడలో అనధికార లే అవుట్లు ఎ.పి.సి.ఆర్.డి.ఎ.జోనల్ డిప్యూటీ డైరెక్టర్ కె.దివ్యలత ఆధ్వర్యంలో అధికారులు తొలగించారని గురజాడ మాజి సర్పంచ్ జంపాన శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ 2021 లో గురజాడ లో 5.58 ఎకరాల్లో వేసిన అక్రమ లేఅవుట్లు పై రాష్ట్ర లోకాయుక్త కు ఫిర్యాదు చేయగా దానిపై విజయవాడ సి.ఆర్.డి.ఎ.కమీషనర్ నివేదిక కోరారు.లోకాయుక్త సమన్లు జారీచేయటం తో స్పందించి న జోనల్ డిప్యూటీ డైరెక్టర్ కె. దివ్యలత ఆధ్వర్యంలో అనధికార లేఅవుట్లును రహదారులను తొలగించారు. దీనిపై సి.ఆర్.డి.ఎ. కమిషనర్ వివేక్‌యాదవ్ జే.డి. కె.దివ్యలత లోకాయుక్తకు నివేదికలు సమర్పించారు. లేఅవుట్ల యజమాని కి సిఆర్ డి ఎ సెక్షన్ల ప్రకారం నోటీసులు జారీ చేశారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

వేణుగోపాల స్వామి ఆలయంలో వెనిగండ్ల ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు : టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ ఆ పార్టీ గుడివాడ నియోజక వర్గ నాయకుడు వెనిగండ్ల రాము శుక్రవారం స్థానిక వేణుగోపాల స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్చకులు అంటే భగవంతుడికి దగ్గరగా ఉంటారని అటువంటి వారి మాట వేదంతో సమానమని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు మండలానికి చెందిన పలువురు టి.డి.పి.శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక స్వాములు నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ పూజలు చేశారు.

జమున మృతి సినీ రంగానికి తీరనిలోటు

విశాలాంధ్ర-మచిలీపట్నం : తెలుగు సినీ రంగంలో సత్యభామగా పేరు గడిచిన ప్రముఖ నటి జమున మరణం తెలుగు సినీ రంగానికి తీరనిలోటని మచిలీపట్నం సాహితి మిత్రులు అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ అన్నారు. పౌరాణిక సాంఘిక భక్తిరస చిత్రాలలో జమున పాత్ర తెలుగు సినీ రంగంలో గుర్తింపు పొందిందని బాలాజీ అన్నారు. జమున లేని లోటును ఎవరూ భర్తీ చేయలేరని, మచిలీపట్నం సాహితి మిత్రులు తరఫున నివాళులర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కళామ్మతల్లి ముద్దు బిడ్డ జమున ఇక లేరు

విశాలాంధ్ర-అవనిగడ్డ : సుప్రసిద్ధ సిని నటీ మా కుటుంబానికి అత్యంత ఆత్మీయురాలు జమున మరణ వార్త దిగ్భ్రాంతి పరిచిందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆందోళన చెందారు. ప్రపంచ తెలుగు మహా సభల నిర్వహణలో నా తండ్రి మండలి వెంకట కృష్ణారావుతో ఎంతో సహకరించారాని, 1977 దివిసీమ ఉప్పెన సమయంలో తొలిగా దివిసీమకు విచ్చేసిన సినితార జమున ను ఆమె ప్రజా సేవలో పేద కళాకారులను ఆదుకున్న నటీ జమున అన్నారు. కృష్ణా పుష్కరాలకు అవనిగడ్డ వచ్చి రెండు రోజులు గడిపారని, రాజకీయాలలో కూడా తన ప్రత్యేకతను చాటుకుని పార్లమెంట్ సభ్యురాలిగా పనిచేశారని, 9 వ లోక్ సభ 1989 నుండి 1991 వరకు రాజమండ్రి లోక్ సభ కాంగ్రెస్ పార్టీ తరుపున పాతినిధ్యం వహించారని జమున ఆత్మకి శాంతి కలగాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు శుక్రవారం ప్రగాఢ సానుభూతి తెలిపారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరుపున అశ్రు నివాళ్ళు అర్పిస్తూ కళామ్మ తల్లి ముద్దు బిడ్డ జమున మరణం బాధకరం అన్నారు. జమున సుమారు 150 సినిమాలలో పలు పాత్రలలో నటించారని, తెలుగు, తమిళ, హిందీ, కన్నడ ప్రజలందరికి చాలా ఇష్టమైన నటీ జమున అని, దివంగత మాజీ ప్రధానిమంత్రి ఇందిరాగాంధీ చొరవతో రాజకీయాలలోకి వచ్చారని రాజమండ్రి లోక్‌సభ నుండి ప్రాతినిధ్యం కాంగ్రెస్ పార్టీ తరుపున వహించారని, జమున ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం కల్పించాలని కోరారు.

కిరణ్‌పాల్‌కు అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-మచిలీపట్నం : గణతంత్ర దినోత్సవ పురస్కరించుకుని కలెక్టర్‌చే ప్రసంసాపత్రం అందుకున్న సేవకులు కిరణ్‌పాల్ కు ప్రజలు అభినందిస్తున్నారు. బెరాక మినిస్ట్రీస్ నిర్వాహకులు కిరణ్‌పాల్‌కు గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం నుంచి ప్రసంసాపత్రం లభించడం పట్నంలోని ప్రముఖులు పలు స్వచ్ఛంద సంస్థలు ఆనందం వ్యక్తపరిచారు. పేదల పెన్నిధిగా అపన్నులకు అండగా నిలిచి జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు గుర్తింపుగా ఆయనను గుర్తించి సామాజిక సేవా విభాగంలో ఉత్తమ సేవకునిగా మిడిటోరియల్ ప్రశంసా పత్రం అందజేశారు. 74వగణతంత్ర దినోత్సవం సందర్భంగా మచిలీపట్నం పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన అవార్డుల ప్రదానోత్సవంలో కలెక్టర్ పి.రంజిత్ భాషా చేతుల మీదుగా ప్రసంసాపత్రం అందుకున్న విషయం పాఠకులకు విధితమే.

మురుగు నీటి సమస్య పరిష్కరించండి

విశాలాంధ్ర-గన్నవరం : బుధవారం పంచాయతీ పరిధిలోని రాజీవ్ కాలనీలో రోడ్ల మీదకి ప్రవహిస్తున్న కార్పొరేట్ సంస్థల మురుగునీరు. గత కొన్ని నెలల క్రితం కాలనీవాసులు ఎస్ టి బి ఎల్ కాలనీ నుంచి మురుగునీరు రాజీవ్ కాలనీలో వస్తుందని ధర్నాకు దిగారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపి ఇప్పటివరకు పట్టించుకోవటం లేదు అని గ్రామస్తుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మురుగునీరు వ్యర్థాల ద్వారా దోమలు బెడద ఎక్కువగా ఉండి కాలనీవాసు విష్యసరాల పాలవుతున్నారని కాలనీ వాసు తెలుపుతున్నారు. చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి కార్పొరేట్ సంస్థలకు కొమ్ముగాసి, బీద ప్రజల మురుగుని రోడ్ల మీదకు వచ్చిందని గోడలు పడపడిపోతున్నాయని గ్రామస్తులు చెప్తున్నారు.

పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలి

విశాలాంధ్ర -మచిలీపట్నం : మారుమూల గ్రామ ప్రజలకు సైతం కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు మరింత సమర్థవంతంగా చర్యలు తీసుకోవాలని మచిలీపట్నం ఎంపీ, దిశ కమిటీ చైర్మన్ వల్లభనేని బాలశౌరి అధికారులకు సూచించారు. మచిలీపట్నం జిల్లా పరిషత్ సమావేశపు మందిరంలో శుక్రవారం దిశ (జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ) కమిటీ సమావేశం మచిలీపట్నం ఎంపీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా, ఏలూరు జిల్లాల దిశా కమిటీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించి కేంద్రం నుంచి జిల్లాకు మంజూరయ్యే పథకాలు, నిధులపై జిల్లా అభివృద్ధి, సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరు, వివిధ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి కృషి యోజన పథకం, గ్రామీణ స్వచ్ఛ భారత్, ప్రధానమంత్రి సడక్ యోజన, జాతీయ ఆరోగ్యమిషన్తో పాటు 41 పథకాల అమలు తీరుపై చైర్మన్ సమీక్షించారు. ఈ సందర్భంగా మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే పథకాలు సక్రమంగా అమలు జరిగేలా దిశా కమిటీ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అలాగే అధికారులు పథకాలు సక్రమంగా అమలయ్యేలా కృషి చేయాలని, క్షేత్రస్థాయిలో పథకాల అమలు తీరులో ఏమైనా ఇబ్బందులు ఉంటే వారు నేరుగా ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కేంద్ర స్థాయి పథకాలు, అనేకం ఉన్నాయని, జిల్లావ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన కొన్ని పథకాలు విజయవంతంగా నిర్వహిస్తున్నారని, మిగతా పథకాలు కూడా అదేస్థాయిలో అమలు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కృష్ణాజిల్లాలో కిసాన్ క్రెడిట్ కార్డులు 51,000 లక్ష్యం కాగా కేవలం 8,870 మందికి మాత్రమే రుణాలు ఇచ్చారని, అలాగే చిన్న మొత్తాల్లో వ్యాపారాలు చేసుకునే లబ్ధిదారులకు కనీసం 50 వేల రూపాయలు ముద్రా లోన్లు సైతం బ్యాంకులు ఇవ్వడం లేదని స్వల్ప మొత్తం లోని రుణాలు ఇవ్వడానికి ఎందుకు జాప్యం చేస్తున్నారని ఎంపీ బాలశౌరి ప్రశ్నించారు. మచిలీపట్నం గుడివాడ మున్సిపల్ పరిధిలో ఈ- టాయిలెట్స్, వాక్యూమ్ సహాయంతో చెత్తను సంగ్రహించే యంత్రాల ఏర్పాటుకు అంచనాలు ఏ మేరకు అవకాశాలు ఉన్నాయో తెలియజేయాలని మచిలీపట్నం గుడివాడ మున్సిపల్ కమిషనర్లకు ఎంపీ దిశా నిర్దేశం చేశారు. అమృత స్కీం ఫేస్ వన్ ప్రగతిపై ఎంపీ ఆరా తీశారు అదేవిధంగా డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణం పట్ల ఎందుకు అలసత్వం చూపుతున్నారని, రెండు ఎకరాల స్థలం కేటాయించినా, గత ఆరు నెలలుగా పీసమెత్తు కార్యాచరణ ఎందుకు జరగలేదని మచిలీపట్నం నగరపాలక సంస్థ కమిషనర్ జి. చంద్రయ్యను ఎంపీ ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పల హారిక, ముడా చైర్మన్ బొర్రా దుర్గా నాగ భవాని విఠల్, నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు, కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, ఏలూరు జిల్లా సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, యూనియన్ బ్యాంక్ జిఎం ఎస్. నవనీత్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం కే రంగరాజన్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం వద్దు

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : ప్రయాణికులకు అవసరమైన మౌళిక వసతుల కల్పనలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా కల్పించటంతో పాటు రైల్వేకు ఆదాయం మరింత పెరిగే విధంగా అధికారులు,సిబ్బంది కృషి చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే అడిషనల్ జనరల్ మేనేజర్(ఎజీఎం) ఉదయ్ కుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం డివిజన్‌లలో పర్యటనలో భాగంగా నెల్లూరు రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేసి, కృష్ణపట్నం పోర్టులో రైల్వే సరుకు రవాణా అవుతున్న వివరాలను పరిశీలించారు. ముందుగా రైల్వేస్టేషన్‌లో హైదరాబాద్‌లోని ఎస్‌సిఎల్ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ అధికారులు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి నెల్లూరు స్టేషన్ రీడెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ స్థితికి సంబంధించి ఎజిఎంను అంచనా వేశారు. అనంతరం పోర్టుకు వెళ్ళి అదానీ కృష్ణపట్నం సైడింగ్ అధికారులతో సరుకు రవాణా పనితీరును సమీక్షించారు. సమీక్షా సమావేశంలో అదానీ కృష్ణపట్నం సైడింగ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సంజయ్ కోశా, రైల్వే అధికారులు పాల్గొన్నారు. కృష్ణపట్నం ఓడరేవు నుండి సరకు రవాణాను పెంచేందుకు జోన్ నుండి పూర్తి స్థాయి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈయన వెంట ఏడిఆర్ఎం డి. శ్రీనివాసరావు(మౌలిక సదుపాయాలు),సీనియర్ డిఈఎన్(సౌత్) పి.వి.రమణ రావు, సీనియర్ డిఈఎన్ (నిర్వహణ) టి.సురేష్ బాబు, డిసిఎం జి. సోమశేఖర్ నాయుడు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

షార్ట్‌సర్క్యూట్‌తో షాపులు దగ్ధం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక తిరుపతమ్మ ఆలయంలో శుక్రవారం తెల్లవారుజామున విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో అమ్మవారి ఆలయ మొదటి గేట్టు ఎడమ వక్కన ఉన్న 19 బొమ్మల దుకాణాలు దగ్ధమయ్యాయి. స్థానిక ఇంఛార్జి ఎస్ అభిమన్యు తెలిపిన వివరాల ప్రకారం ఫిబ్రవరి 5వ తేదీ నుండి పెద్ద తిరుణాళ్ళ నేపథ్యంలో వ్యాపారులు ఎక్కువ సరుకు తెచ్చుకున్నారు. రాత్రి రెండు గంటల సమయంలో 83వ నెంబర్ షాపు నుండి మంటలు రావడంతో షాపులోని వారు బయటకు పరుగు తీస్తూ కేకలు వస్తూ బయటకు వచ్చారు. అక్కడే విధుల్లో ఉన్న హోమ్ గార్డ్స్ విషయాన్ని అగ్నిమాపక శాఖ స్టేషన్‌కు సమాచారం అందించారు. జగ్గయ్యపేట నుంచి అగ్నిమాపక శాఖ అధికారులు వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో 19 దుకాణాలు దగ్ధమయ్యాయని, వ్యాపారులు తెచ్చుకున్న సమాగ్రి పూర్తిగా కాలిపోయాయని తెలిపారు. ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అధికారులు ఊపిరిపిచ్చుకున్నారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఇంఛార్జి ఎస్ అభిమన్యు తెలిపారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకుంటాం

తక్షణ సాయం రూ.10 వేలు అందజేసిన సామినేని

తిరుపతమ్మ దేవస్థానంలో అగ్నికి దగ్ధమైన దుకాణాలను రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెనుగంచిప్రోలు దేవస్థానంలో వ్యాపారుల దుకాణాలు దగ్ధమవడం బాధాకరమని, తిరుపతమ్మ అమ్మవారి పెద్ద తిరునాళ్ల నేపథ్యంలో చిరు వ్యాపారులు అందరూ బొమ్మలు, గాజులు, తిరుణాల వస్తువులు కొనుగోలు చేసుకుని తమ దుకాణాలలో భద్రపరుచుకున్నారని అన్నారు. అర్ధరాత్రి ఒక్కసారిగా దుకాణాలలో మంటలు చెలరేగడంతో దుకాణాలు కాలిపోయాయని అన్నారు. వారిని ఆదుకునేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని, ఈ జరిగిన ఘటనను సీఎం కార్యాలయానికి, రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి, కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి వివరించాని, వారు కూడా సానుకూలంగా స్పందించారని అన్నారు. షాపులు కోల్పోయిన వారికి నూతనంగా దుకాణాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. అదేవిధంగా సంవత్సరం పాటు దుకాణాలకు అద్దె లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. తక్షణ సాయంగా నష్టపోయిన బాధితులకు రూ.10 వేలు ఇస్తారని, సీఎం సహాయనిధి నుండి బాధితులకు సాయం అందే విదంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఇంజం కేశవరావు, ఈఓ లీలాకుమార్ సర్పంచ్ వేల్పుల పద్మకుమారి, జడ్పిటీసి ఉట్ల నాగమణి, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు, చెనీ కుమారి, రాష్ట్ర వైసీపీ నాయకులు వేల్పుల రవికుమార్, మండల వైసీపీ అధ్యక్షులు ఉట్ల నాగేశ్వరరావు, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నరెడ్ల కిషోర్, బోర్డు సభ్యులు, మండల సమైక్య అధ్యక్షురాలు కాకాని పద్మ, రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ బత్తుల రామారావు, సోమయ్య, కాటేపల్లి రవి, అనిగండ్లపాడు సొసైటీ అధ్యక్షులు. పిడికిడి కోటేశ్వరరావు, ఆదిమూలము నరసింహరావు, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలి : సీపీఐ

తిరుపతమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల కార్యదర్శి కనకపూడి బాబురావు, సీపీఐ సీనియర్ నాయకులు వల్లంకొండ బ్రాహ్మం, జక్కులూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి చాట్ల లక్షయ్య, కటారపు కన్నయ్య, సీపీఐ బృందం డిమాండ్ చేసింది. అలాగే కాలి బుడిదైన షాపులను పరిశీలించారు. మండల వైసీపీ నాయకులు ఉట్ల. నాగేశ్వరరావు, జెడ్పీటీసీ ఉట్ల నాగమణి టీడీపీ నాయకులు చింతల సీతారామయ్య, కందిమళ్ళ హనుమంతురావు, కొలిపాక బ్రహ్మం, కొత్తపల్లి సతీష్‌కుమార్, సీపీఎం నాయకులు దార నాగేశ్వరరావు, పిడిమర్తి బాబు, తురక. కొండలు డిమాండ్ చేశారు. బాధితులకు సానుభూతి తెలిపి, ప్రభుత్వం వారికి నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని, మరలా వారు తిరిగి వ్యాపారాలు చేసుకునేలా ఏర్పాట్లు చేయాలని కోరారు.

ఉపాధ్యాయుని సేవలకు సన్మానం

విశాలాంధ్ర-కంకిపాడు : నెప్పల్లి జడ్పీ హైస్కూల్‌లో ఉపాధ్యాయుడు మండవ వెంకట శ్రీనివాసుకు శుక్రవారం సన్మానం చేశారు. గతంలో యూపీ పాఠశాల నుండి హైస్కూల్‌గా ఉన్నతి చేయడంలోనూ, దాని అభివృద్ధిలోనూ కీలకపాత్ర వహించినందుకు, మూడు, నాలుగు, ఐదు తరగతులు హైస్కూల్‌లో కలిపినప్పటి నుండి అనేక విధాలుగా విశేష సేవలను అందించినందుకు చేసిన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కే శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, తల్లమ్మ తల్లి, మురళి తదితరులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులను సత్కరించిన వాకర్స్ అసోసియేషన్

విశాలాంధ్ర-గుడివాడ : వాకర్ అసోసియేషన్ అధ్వర్యంలో శుక్రవారం స్థానిక నీలామహల్ రోడ్డులోని అల్లంబడిలో అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి చిన్న కుమారుడు నవీన్‌కుమార్‌రెడ్డి జన్మదిన సందర్భంగా పిల్లలకు, ఉపాధ్యాయులకు వస్త్ర బహుకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణరెడ్డి, కార్యదర్శి వీరయ్య, ట్రెజరర్ లక్ష్మినారాయణరెడ్డి, సభ్యులు శివ, కేశవ్, పరాశర్, నారాయణరావు, చంద్రశేఖర్ రావు, సత్తిరెడ్డి, ఉమామహేశ్వరరావు, భాస్కర్, సత్యనారాయణ, మల్లిక్, రామక్రిష్ణ ,వీరశేఖర్, సుధాకర్, నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే రావి

విశాలాంధ్ర-గుడివాడ : టిడిపి జాతీయ పధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో శుక్రవారం గుడివాడ నుండి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో టిడిపి నాయకుల కుప్పంవెళ్లి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు గోకవరపు సునీల్, గోవాడ శివా, సయ్యద్ జబీన్, పంద్రాజు సాంబశివరావు, ముళ్ళపూడి రమేష్‌చౌదరి, షణ్ముకు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ప్రభుత్వ ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని కూచిపూడి దక్షిణ హరిజనవాడలో గుండెపోటుతో మరణించిన కైలా పాల్ ప్రభాకర్ కుటుంబానికి వైఎస్ఆర్ బీమా పథకంలో భాగంగా మట్టి ఖర్చులు నిమిత్తం రూ.10 వేలు శుక్రవారం అందజేశారు. మృతుని భార్య (నామిని) నాగలక్ష్మికి ఉపసర్పంచ్ కైలా లక్ష్మి, 2వవార్డు పంచాయతీ సభ్యులు కావూరి పూర్ణచంద్ర శర్మ నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఇస్లావతు భవాని, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ పి ఉమామహేశ్వరరావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఎలక్ట్రిషన్ డే..

విశాలాంధ్ర-గుడివాడ : ది గుడివాడ తాలూకా ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎలక్ట్రీషన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఎన్‌జీవో హోమ్‌లో ఎలక్ట్రిషన్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఆర్ఐ వెనిగండ్ల ఫౌడేషన్ అధినేత వెనిగండ్ల రాము పాల్గొన్ని మాట్లాడుతూ థామస్ ఆల్వా అడిసిన్ వారసులు ఎలక్ట్రిషన్స్ చేసేవవరేన్నారు. అయన లేకుంటే లోకం చీకటిలో ఉండేదన్నారు. ఏ రంగంలో ఐనా కలిసి కట్టుగా ఉంటేనే హక్కులు సాధించుకోగలమన్నారు. ఎలక్ట్రికల్ పనిచేసి వారికి ఉచితంగా సేఫ్టీ కిట్లు పంపిణికి సిద్ధంగా ఉనన్నారు. యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభమైన భీష్మ ఏకాదశి మహోత్సవాలు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : త్రిపుర కల్చరల్ ఆర్ట్స్, అన్నమయ్య పరివారం హైదరాబాద్, తదితర కళా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 27 నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు సంగీత కళాకారులు, విద్వాంసులు వారి వారి తల్లిదండ్రులకు ఉత్తమ లోకాల ప్రాప్తి కలగాలని సత్యనారాయణ పురం శివాజీ కేఫ్ సమీపానగల శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో నాద సంగమం పేరిట నిర్వహిస్తున్న భీష్మ ఏకాదశి మహోత్సవాలు శుక్రవారం సాయంత్రం ప్రారంభమయ్యాయి. నెమ్మలూరి చంద్రశేఖర్ భక్తి రంజని, జి రామలక్ష్మి (విజయనగరం) చే వాగ్గేయకారుల కీర్తనల గానం భక్తితత్వాన్ని చాటుతూ జరిగింది. ప్రముఖ నాట్యాచార్యులు జోశ్యుల శ్రీరామచంద్రమూర్తి నృత్య దర్శకత్వంలో వారి శిష్య బృందం ప్రదర్శించిన నాట్యంశాలు రమణీయంగా సాగాయి. కార్యక్రమాలకు వయోలిన్ తో డాక్టర్ పాణ్యం దక్షిణామూర్తి మృదంగంతో అమ్ముల ఎస్ ప్రసాదులు సహకరించారు. పర్యవేక్షణ డాక్టర్ పాణ్యం దక్షిణామూర్తి,బాలా త్రిపుర సుందరి, బుర్రా పద్మనాభశర్మ భాగవతులు తదితరులు చేశారు.

మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కృత్తివెన్ను : వచ్చే నెలలో జరగనున్న మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు అధికారులందరూ చిత్తశుద్ధితో కృషిచేయాలని ఎంపీపీ కూనసాని గరుడప్రసాదు పిలుపునిచ్చారు. దుర్గా పార్వతీ సమేత నాగేశ్వరస్వామి మహాశివరాత్రి మహోత్సవాలు ఫిబ్రవరి 17 తేది నుండి 21 తేది వరకూ జరగున్నాయి. ఈ ఉత్సవాలను విజయవంతం చేసేందుకు దేవాలయం వద్ద వివిధ శాఖల అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. మహాశివరాత్రి పర్వదినం రోజున దాదాపు లక్షమంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు వస్తారని అంచానా వేస్తున్నారు. ఈ అంచనాలకు తగినట్లు ఏర్పాట్లు చేసేందుకు తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించారు. తహశీల్దార్ రామకోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎఎంసి చైర్మన్ కొల్లాటి గంగాధరరావు, జెడ్‌పిటిసి సభ్యురాలు మైలా రత్నకుమారి, ఆలయ మేనేజరు శింగనపల్లి శ్రీనివాసరావు, చైర్మన్ పట్టపు నాగేశ్వరరావు, వైసిపి కన్వీనర్ వైధాని వెంకట్రాజు, పిఎసిఎస్ అధ్యక్షులు చైర్మన్ కూనసాని లక్ష్మోజీ, గోపిశెట్టి అమృతలింగం, వల్లబు బాబూరావు, కూనసాని వాసు, కానుమల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తికి మత్తి ఆశీస్సులు

విశాలాంధ్ర-అవనిగడ్డ : ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ అదనపు న్యాయమూర్తిగా నియమితులైన వి. గోపాలకృష్ణా రావును అవనిగడ్డ ప్రముఖ సీనియర్ న్యాయవాది మత్తి వెంకటేశ్వరరావు ఆశీర్వచనలు అందించారు. చల్లపల్లికి చెందిన గోపాలకృష్ణరావు 1990లో అవనిగడ్డలో మత్తి వెంకటేశ్వరరావు వద్ద జూనియర్ న్యాయవాదిగా ప్రస్థావం ప్రారంభించి తదనంతరం న్యాయమూర్తిగా నియమితులై అంచలంచలుగా ఎదుగుతూ శుక్రవారం హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులై హైకోర్టులో ప్రమాణ స్వీకారం చేశారు. మత్తి గోపాలకృష్ణారావుతో నాటి స్మృతులను గుర్తు చేసుకుని తనకు ఎంతో గర్వంగా ఉందని, తన మొదటి జూనియర్ న్యావాది హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా ఎదగడం ప్రమాణ స్వీకారానికి వచ్చి ఆశీర్వాదం ఇవ్వమని కోరడం మర్చిపోలేని మధురానుభూతి సంఘటనగా నిలుస్తుందన్నారు. అవనిగడ్డ బార్ అసోసియేషన్ సభ్యునిగా న్యాయవాద వృత్తి ప్రారంభించిన గోపాలకృష్ణరావు న్యాయమూర్తి కావడం దివిసీమకే గర్వకారణం అని మత్తి అన్నారు.

తెలుగు రాష్ట్రాల్లో షార్ట్ ఫిలిం పోటీలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మధు ఫిలిం స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహణలో ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్, ఏపీ మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సహకారంతో ఫిబ్రవరి 10, 11, 12 తేదీలలో మంగళగిరిలోని హ్యాపీ రిసార్ట్స్ రిక్రియేషన్‌లో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ఔత్సాహిక లఘు చిత్ర నిర్మాతలకు షార్ట్ ఫిలిం కాంటెస్టును నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు అంబటి మధుమోహన్‌కృష్ణ తెలిపారు. ఎంజీరోడ్డులోని ఆచార్య రంగా నగర్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. నేటి యువత ఎంతో టాలెంట్‌ను ఉపయోగించి ప్రతిభాపాటవాల వేదికగా లఘు చిత్రాలను నిర్మిస్తున్నారని ఇటువంటి వారి ప్రతిభ వెలికితీసేందుకు షార్ట్ ఫిలిం కాంటెస్ట్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రథమ బహుమతిగా రూ.50వేలు, ద్వితీయ బహుమతిగా రూ.30వేలు, తృతీయ బహుమతిగా రూ.20వేలు, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ కెమేరామెన్, ఉత్తమ సంగీత దర్శకుడు, ఉత్తమ నటుడు, ఉత్తమ నటిలకు ఒక్కొక్కరికీ రూ.5వేలు ప్రోత్సాహక నగదు బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. షార్ట్ ఫిలిం కాంటెస్ట్‌లో పాల్గొనేవారు ఎంట్రీ ఫీజు రూ.500 చెల్లించి దరఖాస్తు చేసేందుకు ఫిబ్రవరి 5 ఆఖరు తేదీగా నిర్ణయించామన్నారు. ఈ లఘు చిత్ర నిర్మాతలు పాటించాల్సిన నిబంధనలు వివరిస్తూ షార్ట్ ఫిలిం నిడివి పది నిమిషాలకు మించకూడదన్నారు. కార్యక్రమంలో బిగ్‌బాస్ కంటెస్ట్, బ్లాక్ స్టార్ సాల్మన్ షానీ మాట్లాడుతూ కేవలం ప్రతిభ ఆధారంగా విజేతలను ఎంపిక చేయడం హర్షణీయమన్నారు. షార్ట్ ఫిలిం కాంటెస్ట్ బ్రోచర్‌ను ఆవిష్కరించారు. విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు హెచ్.వి.ఆర్.ఎస్.ప్రసాద్, దొంతాల ప్రకాష్, నందివాడ నాని, కిరణ్ నందివాడ, దిలీప్‌రాజా, తదితరులు పాల్గొన్నారు.

అదానీ గ్రూప్ షేర్లలో అవకతవకలపై సెబీ దర్యాప్తు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి కర్త,కర్మ,క్రియాగా ఉంటూ దేశ సార్వాభౌత్వానికి మచ్చ వచ్చే విధంగా ఉన్న అదానీ గ్రూప్ తన షేర్లలో అవకతవకలకు పాల్పడుతోందని,ఖాతాల్లోనూ మోసాలు చేస్తోందని అమెరికాకు చెందిన ప్రముఖ పెట్టుబడుల పరిశోధక సంస్థ హిండెన్ బర్గ్ రీసెర్చ్ ఓ నివేదికను విడుదల చేసిందని దానిపై తక్షణం సెబీ, ఆర్బీఐ విచారణ జరిపించాలని ఆంధ్రప్రదేశ్ ప్రొఫెషనల్స్ ఫోరమ్ అధ్యక్షులు నేతి మహేశ్వరరావు డిమాండ్ చేశారు. విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అదాని సంస్థల గ్రూప్ స్కాం పై హిండెన్ బర్గ్ నివేదిక ఆధారంగా ప్రపంచంలో ఎక్కడైతే ఆర్థిక నేరాలు,ఆర్థిక అంశాల్లో స్కామ్ సంస్థ దర్యాప్తు చేస్తుంది అందులో అదాని గ్రూప్ ఇచ్చిన డేటాలో షేర్ మార్కెట్, బ్యాంకులు,బినామీ కంపెనీల ఏ విధంగా తారుమారు చేశారో వివరాలు ఉన్నాయి ఆ నివేదికపై 86 ప్రశ్నలు లేవనెత్తారు వాటికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత అదాని కంపెనీకి ఉంది చేప్పలేకపోతే అవినీతికి పాల్పడినట్లే అవుతుందన్నారు.2003-04 వరకు వినోద్ అదాని సోదరులు డైరెక్టర్లుగా ఉన్న వారికి ఆర్థిక నేరాలతో సంబంధాలు ఉన్నాయి స్టాక్ మార్కెట్లను బయట దేశాల నుంచి పెట్టుబడులు పెట్టడం ద్వారా షేర్ మార్కెట్లను తారుమారు చేశారు సెబీ నిబంధనల ప్రకారం ప్రోమోటర్లకు 70 శాతం కన్నా ఎక్కువ ఉండకూడదు కానీ బయట దేశాల నుంచి బినామీ కంపెనీల ద్వారా పెట్టుబడులు పెట్టి షేర్లకు కృత్రిమ ధరలు పెంచారన్నారు. సెబీ, ఆర్బీఐ తమ పాత్రను పోషించాలి అని కోరారు.ఈ కార్యక్రమంలో ఫోరమ్ జాయింట్ సెక్రటరీ పావులూరి ఖాజారావు పాల్గొన్నారు.

టిడ్కో బాధితులకు అండగా సీపీఐ

విశాలాంధ్ర-విజయవాడ (చిట్టినగర్) : టిడ్కో ఇళ్ల బాధితులకు అండగా సీపీఐ ఉంటుందని పార్టీ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు అన్నారు. సీపీఐ 53వ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో చేపల మార్కెట్ వద్ద టిడ్కో ఇళ్లు, జగనన్న ఇళ్ల లబ్ది దారులతో నిర్వహించిన సంతకాల సేకరణ కార్యక్రమంలో జి కోటేశ్వరరావు పాల్గొని ప్రారంభించారు. లబ్ధిదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదలకు ఇళ్ల కోసం 11 వేల మందినీ ఎంపిక చేసి వారి నుండి 25 వేలు, 50 వేలు, లక్ష రూపాయల చొప్పున డబ్బులు కట్టించుకొన్నారని తెలిపారు. అలాగే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు పేదల అందరికీ ఇళ్లు వాగ్దానం చేసి, అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అయినా ఏ ఒక్కరికీ ఇళ్లు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. చేతికి పట్టాలు ఇచ్చారు కానీ, స్థలాలు ఎక్కడ ఉన్నాయో తెలియదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. బాధితులకు అండగా సీపీఐ నిలుస్తుందన్నారు. అందులో భాగంగా ఫిబ్రవరి 22వ తేదీన నిర్వహించే మహాధర్నాలో లబ్ధిదారులు పాల్గొనాలని జయప్రదం చేయాలని కోరారు. అందరికీ టిడ్కో ఇళ్లు ఇవ్వాలని, జగనన్న ఇళ్ల నిర్మాణం కి రూ 1,80,000 వేలు కాకుండా కనీసం రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ ఇంచార్జి, నగర కార్యవర్గ సభ్యులు కొట్టు రమణారావు, నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు, నగర మహిళా సమైక్య ప్రధాన కార్యదర్శి పంచదార దుర్గాంబ, డివిజన్ కార్యదర్శి కృష్ణారావు సహాయ కార్యదర్శి తంగేటి అజయ్‌కుమార్, డివిజన్ పార్టీ సీనియర్ నాయకులు 37వ డివిజన్ కార్యదర్శి రాజాకుల్ శ్రీనివాసరావు, పొట్నూరు చిన్న డివిజన్ పార్టీ నాయకులు ఇళ్ల కనకారావు, డివిజన్ మహిళా సమైక్య కార్యదర్శి బి. ఝాన్సీ లక్ష్మి, కొట్టు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

48వ డివిజన్‌లో..

సీపీఐ 48 వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో టిడ్కో ఇళ్ల లబ్దిదారులతో సంతకాలు సేకరణ కార్యక్రమం శుక్రవారం స్థానిక పత్తిపాటి సిద్దయ్య వీధిలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నగర కార్యవర్గ సభ్యులు డివి.రమణబాబు మాట్లాడుతూ టిడ్కో ఇళ్లకు డబ్బులు కట్టిన వారందరికి కక్ష సాధింపు లేకుండా ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. అదే సమయంలో సచివాయాలనికి వెళ్లి వస్తున్న పీసా లక్ష్మి ఈ కార్యక్రమానికి వచ్చి తన ఆవేదనను నాయకుల దృష్టికి తీసుకువచ్చారు.తనను రూ.35వేలు కట్టమంటున్నారని చెప్పారు. తాను పెన్షన్‌తో జీవితం నడుపుతున్నానని, ఆదాయం సరిపోవటం లేదని సిబ్బందికి తెలుపగా డబ్బులు కట్టకపోతే పట్టా తిరిగి ఇచ్చేమంటున్నారని ఇక ఈ పట్టా ఎందుకని ఆమె తను బాధను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నగర మహిళా సమాఖ్య నాయకులు చింతాడ పార్వతి, ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బెవర శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శి ఎస్వి రమణ, కే వెంకటేశ్వరరావు, తొత్తడ సోమి నాయుడు, షేక్ బాషా, చీరల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

45వ డివిజన్‌లో..

టిడ్కో ఇళ్ల లబ్దిదారులకు ఇళ్లు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు పంచదార్ల దుర్గాంబ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 45వ డివిజన్ బ్రహ్మయ్య కాలనీలో ఇంటింటికీ వెళ్లి జగనన్న ఇళ్లు, టిడ్కో ఇళ్ల లబ్దిదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు పెద్ద ఎత్తున పాల్గొని అర్జీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ఉప్పలపాటి శివ ప్రసాదరాజు, సహాయ కార్యదర్శి అంజూరు సూరిబాబు, స్థానిక పార్టీ నాయకులు పడాల తౌడమ్మ, కె.దేవరాజ్, సావితమ్మ, జ్యోతి, పి.విశాల్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవా క్రిస్టా కోసం బుకింగ్స్ ప్రారంభించిన టయోటా కిర్లోస్కర్ మోటర్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): టయోటా కిర్లోస్కర్ మోటర్ (టీకెఎం) తమ నూతన ఇన్నోవా క్రిస్టా కోసం బుకింగ్స్‌ను ప్రారంభించింది. 2005లో ఇన్నోవాను పరిచయం చేసిన నాటి నుంచి ఈ వాహనం భారతీయ మార్కెట్‌లో ఇంటి పేరుగా మారిపోయింది. దీనియొక్క సౌకర్యం, భద్రత, విశ్వసనీయత, విలాసం, శక్తి పరంగా ఇది ప్రశంసనలను పొందింది. ఈ నూతన ఇన్నోవా క్రిస్టా ఇప్పుడు వృద్ధి చేయబడిన ఫ్రంట్ ఫాసియాతో వస్తుంది. ఇన్నోవా క్రిస్టా బుకింగ్స్ ప్రారంభమయ్యాయి.

పోరాటాలతోనే పేదలకు సంక్షేమం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: కమ్యూనిస్టులు చేసిన పోరాటాలతోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, మరిన్ని పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్.కోటేశ్వరరావు అన్నారు. విస్సన్నపేటలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వాలు పేదలపై ప్రేమచూపుతూ, ఓట్ల రాజకీయాలు చేస్తాయన్న విషయాన్ని ప్రజలంతా గుర్తించాలన్నారు. వామపక్షపార్టీల పోరాటాలతోనే ప్రస్తుతం అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రభుత్వాలు అమలు చేస్తూ, ఇదంతా తమ గొప్పగా చూపుతున్నాయని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి పేద కుటుంబానికి కనీసం రెండు సెంట్ల భూమి, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు మంజూరు చేయాలని తమ పార్టీ డిమాండ్ చేస్తోందన్నారు. పేదలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 22వ తేదీన చేపట్టిన మహాధర్నా కార్యక్రమాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల కార్యదర్శి ఎం.త్యాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తిరువూరు నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు తూము కృష్ణయ్య, నాగుల్‌మీరా, స్థానిక నేతలు మోతే శోభనాచలం, పితాని నాగేశ్వరరావు, మోతే సుబ్బారావు, మేడా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పేదల నుంచి రెండు సెంట్ల భూమి, గృహనిర్మాణానికి రూ.5లక్షలు అనే అంశంపై సంతకాల సేకరణ చేశారు.

టిడ్కో లబ్ధిదారుల సంతకాల సేకరణ

విశాలాంధ్ర-విజయవాడ : సీపీఐ 49వ డివిజన్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం టిడ్కో లబ్దిదారుల నుంచి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. పిల్లా కనకయ్య వీధి, బంకా కామరాజు వీధుల్లో సీపీఐ నాయకులు పర్యటించారు. టిడ్కో లబ్దిదారులకు వెంటనే ఇళ్లు కేటాయించాలని, జగనన్న లబ్దిదారులకు ఇళ్ల నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లబ్ది దారుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి బోరా రామకృష్ణ, కె.చిన్నారావు, ఇప్పిలి రంగారావు, వి.శ్యామ్‌సన్ తదితరులు పాల్గొన్నారు.

43వ రోజుకు రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రాన్ని వీరులపాడు లోని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ 43వ రోజు రిలే నిరాహార దీక్షలో వీరులపాడు గ్రామస్తులు శుక్రవారం పాల్గొన్నారు. 43వ రోజున రిలే నిరాహార దీక్షలో పొందుగల వెంకట్రావు,వాసిరెడ్డి నర సింహారావు, సాంబెత్తిన వెంకటేశ్వర్లు, సూర్యదేవర మురళి, వాసిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రం తరలింపు నిర్ణయం ప్రభుత్వం వెనక్కి తీసుకునే వరకు తమ నిరసనను రోజు రోజుకి ఉధృతం చేస్తామని తెలిపారు.

ఉత్సాహంగా 1వ డివిజన్ ఏఐవైఎఫ్ ప్రథమ మహాసభ

విశాలాంధ్ర-విజయవాడ : అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఒకటో డివిజన్ ప్రథమ మహాసభ కామ్రేడ్ చంద్ర రాజేశ్వరరావు భవనంలో ఇ.పి. ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బెవర శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే మల్లాది విష్ణు బార్ షాపుల పైన పెట్టే దృష్టి నియోజకవర్గంలో పెడితే బాగుండేదని విమర్శించారు. ఎటు చూసినా దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నా డివిజన్ కార్పొరేటర్ కూడా సరిగా పట్టించుకోవట్లేదన్నారు. ప్రభుత్వ పథకాలు మొక్కుబడిగా అందుతున్నాయని జగనన్న ఇల్లు గత ప్రభుత్వంలో టిట్కో ఇల్లు డబ్బులు కట్టమన్నారని కట్టినా ఫలితం లేదన్నారు. నగర ఉపాధ్యక్షులు కాళ్ళ విజయ్ మాట్లాడుతూ యువకులందరూ నడుం బిగించి ఎక్కడ అన్యాయం జరిగినా నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. ఒక్కొక్కరు ఒక్కొక్క భగత్ సింగ్ అవ్వాలని అప్పుడే మన రాష్ట్ర అభివృద్ధి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర యువజన సమైక్య ఆఫీస్ బ్యారేర్లు కాళ్ల విజయ్, డివిజన్ సమైక్య కార్యదర్శి, ఐ.ఆంజనేయులు, అధ్యక్షులు ఇ.పి.ప్రసాద్, ఎస్.కృష్ణమోహన్ ప్రసాద్, ఎస్.సాయి ఎస్.కె అలీ, ఐదుగురు సభ్యులతో డివిజన్ కమిటీగా తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహాసభలో నూతనంగా ఎన్నికైన సభ్యులను సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు కొడాలి ఆనందరావు అభినందించారు.

ఐతా చిన్నారావు, ఇపి.అప్పారావులకు నివాళులు:

మహాసభ ప్రారంభానికి ముందు ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు పార్టీలో పని చేసిన నాయకులు సేవలను గుర్తు చేసుకున్నారు. సీపీఐ అప్పటి 36వ డివిజన్ సమైక్య మాజీ కార్యదర్శిగా పని చేసిన ఐతా రాజు చిన్నారావు 12 వర్ధంతి సభ జరిగింది. సీపీఐ పార్టీ శ్రేణులు, యువజన సమైక్య నాయకులు ఐతా రాజు చిన్నారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు కొడాలి ఆనంద్ రావు మాట్లాడుతూ రాజు చిన్నారావు 1వ డివిజన్లో అఖిల భారత యువజన సమైక్య, కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాలో బలంగా పనిచేశారని గుర్తు చేశారు. మరో మాజీ కార్యదర్శి ఇ.పి.అప్పారావు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఆ ప్రాంతంలో వంతెన నిర్మాణంలో ఈపీ అప్పారావు బాధ్యత వహించి ఎనలేని కృషి చేశారన్నారు. కోలాటాలు బేతాళ ప్రదర్శనలు చేసి ప్రజలని అబ్బురపరిచేవారని తెలిపారు. ఈ ప్రాంతంలో అప్పారావు లేని లోటు తీర్చలేనిదన్నారు.

పెన్మెత్స కుటుంబానికి టీడీపీ నేతల పరామర్శ

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టి నగర్) : పశ్చిమ నియోజకవర్గం, భవానీపురం నందు ఇటీవల మరణించిన తెలుగు యువత నాయకులు పెన్మెత్స వర్మ కుటుంబ సభ్యులను ఎంపీ కేశినేని నాని, టీడీపీ నాయకులు బుద్ధా వెంకన్న, నాగుల్ మీరా శుక్రవారం పరామర్శించి రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వర్మ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పత్తి నాటేశ్వరరావు, యువ నాయకులు కాంద్రేగుల రవీంద్ర, పెద్ది సతీష్, పెద్ది శ్రీను, యువి. శివాజీ, శ్యామ్, దాసరి రవి, ప్రసన్న లక్ష్మి వల్లభనేని, ముప్పా విజయ, తుపాకుల రమణమ్మ, బి రామారావు తదితరులు పాల్గొన్నారు.

145 రద్దుపై క్రెడాయ్ హర్షం

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : ప్రైవేట్ లే అవుట్లలో ఐదు శాతం ప్రభుత్వానికి కేటాయించాలంటూ ఇచ్చిన నెంబర్ 145 రద్దు చేస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు క్రెడాయ్ విజయవాడ చాప్టర్ అధ్యక్షుడు కే రాజేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి. ఓ.నెం. 145 ను రద్దు చెయ్యటం వల్ల నిర్మాణ రంగం, మరీ ముఖ్యంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులే కాకుండా సామాన్య ప్రజానీకం కూడా ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నిర్మాణ రంగానికి చేయూత నిచ్చే విధమైన గొప్ప చర్య తీసుకున్న మన యువ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డికి, మునిసిపల్ పరిపాలన శాఖామాత్యులు ఆదిమూలపు సురేష్ కి, ముఖ్య ప్రిన్సిపాల్ కార్యదర్శి వై. శ్రీలక్ష్మి కి, డిటిసిపి ఆర్.జె. విద్యుల్లతకి క్రెడాయి క్రెడి ఆంధ్రప్రదేశ్ చాప్టర్ చైర్మన్ ఎస్ వెంకట్రామయ్య, ప్రెసిడెంట్ బి రాజ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కే ఎస్ సి బోస్, విజయవాడ చాప్టర్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

జమున మృతికి ప్రజానాట్యమండలి సంతాపం

విశాలాంధ్ర-విజయవాడ : ప్రముఖ సినీ నటి జమున మృతికి ప్రజానాట్య మండలి విజయవాడ సమితి శుక్రవారం సంతాపం ప్రకటించింది. ఈ మేరకు నాయకులు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి వ్యవస్థాపకుల్లో ఒకరైన డాక్టర్ గరికపాటి రాజారావు దర్శకత్వం వహించి నిర్మించిన చలనచిత్రం పుట్టిల్లు సినిమా ద్వారా తన నటనాచాతుర్యాన్ని కొనసాగిస్తూ తన విజయ పరంపరను అనేక చిత్రాలలో కొనసాగిస్తూ అగ్ర నటిగా పేరుగాంచిన జమున చనిపోవడం చాలా బాధాకరం అన్నారు. ఆమె నటించిన చిత్రాలు అజరామరం ఎటువంటి అశ్లీలతకు తావు లేకుండా చక్కటి కుటుంబ కథా చిత్రాల్లో నటించి మెప్పించినటువంటి జమునకి విజయవాడ నగర ప్రజానాట్యమండలి ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటించారు. ఆమె కుటుంబానికి సానుభూతి తెలిపారు. జమున విజయవాడలో గతంలో జరిగిన ప్రజానాట్య మండలి మహాసభల్లో పాల్గొన్నారని గుర్తు చేసుకున్నారు. సినిమా వేడుకల్లో పాల్గొనేందుకు విజయవాడ వచ్చిన సందర్భంలో యువతకు సినిమా రంగంలో రాణించేందుకు అవసరమైన అనేక విషయాలను సూచించే వారని తెలిపారు. సినీ పరిశ్రమలో వస్తున్న మార్పులపై ఆమె తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పేవారని పేర్కొన్నారు. జమున మృతికి నివాళులర్పించిన వారిలో ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు ఎస్కే నజీర్ గౌరవ అధ్యక్షులు కేవీ భాస్కరరావు, ఇన్చార్జి లంక దుర్గారావు, నగర కార్యదర్శి దోనేపూడి సూరిబాబు, రైల్వే రంగారావు కాళ్ల చిన్నప్ప తదితరులు ఉన్నారు.

జమున మృతికి సాహితీ స్రవంతి సంతాపం

విశాలాంధ్ర-విజయవాడ : ప్రముఖ సినీనటి జమున మృతికి సాహితీ స్రవంతి సంతాపం ప్రకటించింది. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో సంస్థ గౌరవాధ్యక్షులు తెలకపల్లి రవి, అధ్యక్షులు కెంగార మోహన్, ప్రధాన కార్యదర్శి కె.సత్యరంజన్ ఆమెకు నివాళులర్పించారు. జమున అలనాటి మేటి నటిగా బహుభాషా చిత్రాల్లో విభిన్నమైన పాత్రల్లో నటించి సినీరంగంలో చిరస్మరణీయమైన ముద్ర వేసిన ప్రముఖ నటి జమున మరణంతో ఒక తరం ముగిసిపోయిందన్నారు. ఆమె మరణం భారతీయ సినిమా పరిశ్రమకే తీరని లోటు. ఖిల్జీ రాజుపురం నాటకం ద్వారా నాటక రంగంలోకి వచ్చిన జమున ప్రజానాట్య మండలి ద్వారా వెలుగులోకి వచ్చారు. డాక్టర్ గరికపాటి రాజారావు దర్శకత్వంలోని పుట్టిల్లు సినిమాలో నటించేందుకు అవకాశం ఇచ్చారు. నటిగా తన వ్యక్తిత్వాన్ని కాపాడుకుంటూను ఆత్మ విశ్వాసంతో గొప్ప నటులతో నటించారు. తెలుగు, కన్నడ, తమిళ, హిందీ భాషల్లో చిత్రాల్లోని సుప్రసిద్ధ నటులతో నటించారు. సంగీతంలో ప్రవేశమున్న జమున హార్మోనిస్టుగా కూడా విశేష ప్రతిభ కనబర్చారు. తెలుగులో ప్రఖ్యాత నటులు యస్వీఆర్, ఎన్టీఆర్, ఏయన్నార్, కృష్ణ తదితర అగ్రనటులందరితోనూ నటించారు. ప్రజానాట్య మండలి పునరుద్ధరణ సమయంలోనూ సహకరించారు. కర్నాటక రాష్ట్రంలోని హంపిలో 1936 ఆగస్టు 30న జన్మించిన జమున సత్యభామ పాత్రకు జీవం పోశారు. జమున మృతికి సంతాపం తెలియజేస్తూ ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

నగరంలో 'రైటర్ పద్మభూషణ్' టీం సందడి

విశాలాంధ్ర విజయవాడ (లబ్బీపేట) : రైటర్ పద్మభూషణ్ మూవీ టీం విజయవాడలో సందడి చేసింది. ఫిబ్రవరి 3 న ఈ సినిమా రిలీజ్ కాబోతున్న నేపథ్యంలో మూవీ ప్రమోషన్ లో భాగంగా నగరానికి వచ్చిన చిత్ర యూనిట్ విజయవాడలోని ఓ హెటల్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో హీరో సుహాస్ మాట్లాడుతూ రైటర్ పద్మభూషణం చిత్రం కుటుంబ సమేతంగా చూడదగ్గదని, ఈ చిత్రంలో ఫన్ , ఫ్యామిలీ, సెంటిమెంట్, కామెడీ, ఇలా అన్ని ఎలిమెంట్స్ ఉన్నాయని చెప్పారు.

సాగులో మెళకువలు పాటించాలి : విజయ భారతి

విశాలాంధ్ర-తిరువూరు: పంటల సాగులో మెలకువలు పాటిస్తే నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చునని జిల్లా వ్యవసాయాధికారిణి విజయ భారతి రైతులకు సూచించారు. మండలంలోని మునుకుళ్లలో శుక్రవారం పొలంబడి కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఆమె రైతులకు శత్రు, మిత్ర పురుగుల గుర్తింపు పై అవగాహన కల్పించారు. పంటలను నాశనం చేసే పురుగులను గుర్తించడానికి లింగాకర్షగా బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని, శత్రు, పురుగులను నాశనం చేసేందుకు మాత్రమే పురుగుమందులను పిచికారి చేయాలని తెలిపారు. పంటలకు మేలు చేసే మిత్ర పురుగులను వృద్ధి చేసేందుకు ఏర్పాట్లను చేయాలన్నారు. డ్రోన్లతో పురుగుమందులు పిచికారి చేయడంపై అవగాహన కల్పించారు. ప్రభుత్వం డ్రోన్లను సబ్సిడీపై అందించడంతోపాటు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ కూడా ఇస్తారన్నారు. తిరువూరు సహాయ వ్యవసాయ సంచాలకులు జీ కెనడి, తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శీలం నాగ నర్సిరెడ్డి, ఏవో పద్మ, మునుకుళ్ళ పిఎసిహెచ్ చైర్మన్ వెదురు గోపిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

న్యాయస్థానం చెప్పినా...అందని పరిహారం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రైతులకు వెంటనే పరిహారం అందించాలని న్యాయస్థానం ఆదేశించినా, విద్యుత్‌సంస్థలు అందించకపోవటంతో రైతులు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. మండలంలోని నరసాపురం నుంచి నూజివీడు వరకు విద్యుత్‌శాఖ 132/33 కేవీ. విద్యుత్‌లైన్ ఏర్పాట్లకు గతంలో చర్యలు ప్రారంభించింది. రైతుల నుంచి భూసేకరణ చేపట్టేందుకు నిర్ణయించగా, వారికి చెల్లించే ధర విషయంలో రైతులతో ఏకీభావం కుదరకపోవటంతో రైతులు ఆందోళన లేవనెత్తారు. నాటి నుంచి పరిహారం ఇవ్వకపోవటంతో రైతులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, న్యాయప్రకారం వారికి చెల్లించాల్సిన పరిహారాన్ని జనవరి 2వ తేదీలోగా చెల్లించాలని కోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పు సైతం అమలు కాకపోవటంతో కోర్టు తీర్పు అమలుకు చొరవ తీసుకోవాలని కోరుతూ తాతకుంట్ల, నరసాపురం తదితర గ్రామాలకు చెందిన పలువురు రైతులు శుక్రవారం జిల్లా కలెక్టర్ ఢిల్లీరావును నేరుగా కలసి, వినతిపత్రం అందజేశారు.

నేటి నుండి ఖాదీ ఫెస్ట్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అధ్వర్యంలో నేటి నుండి నగరంలోని పడమట పంట కాలువ రోడ్డులో ఉన్న మేరీస్ స్టెల్లా కాలేజీ ఇండోర్ స్టేడియంలో రాష్ట్రప్రభుత్వం తరుపున మార్కెటింగ్ ఎగ్జిబిషన్,ఖాదీ ఫెస్ట్ ను పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని),నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మితో పాటు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా ప్రారంభిస్తున్నామని కె.వి.ఐ.సి.స్టేట్ డైరెక్టర్ ఎస్. గ్రీఫ్ తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మార్కెటింగ్ ఎగ్జిబిషన్ యొక్క ప్రధాన ఉద్దేశ్యం అన్నారు.

లారీస్ కంపెనీ అధినేతకు మాతృవియోగం

విశాలాంధ్ర-కంచికచర్ల: ప్రముఖ పారిశ్రామికవేత్త లారస్ కంపెనీ అధినేత చావా సత్యనారాయణ తల్లి చావా తులసమ్మ స్వగ్రామమైన ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం మున్నలూరి గ్రామంలో గురువారం మధ్యాహ్నం మృతి చెందారు తల్లి మృతి చెందిన వార్త తెలిసిన వెంటనే హైదరాబాదు నుండి మున్నలూరు గ్రామానికి చేరుకున్నారు. శుక్రవారం చావా తులసమ్మ అంత్యక్రియలను నిర్వహించారు విషయం తెలుసుకున్న విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని నాని శుక్రవారం మున్నలూరు గ్రామానికి వచ్చి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించారు అనంతరం అంత్యక్రియలలో పాల్గొన్నారు ఈ సందర్భంగా చావా సత్యనారాయణ తో పాటు అతని సోదరుడు చావా నరసింహారావు తోబుట్టువులు కుటుంబ సభ్యులను ఓదార్చరు ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, సూర్యదేవర నాగేశ్వరరావు, సూర్యదేవర అభినయ్ ,తొండపునేని నాగేశ్వరరావు మచ్చ పుల్లారావు హనుమంతరావు సర్పంచ్ కొంగర మురళి వెలగా వెంకటేశ్వరరావు లు కార్యక్రమంలో పాల్గొన్నారు

అగ్నిప్రమాద బాధితులకు 25 కేజీల రైస్ బ్యాగ్ పంపిణీ

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు లోని తిరుపతమ్మ అమ్మ వారి ఆలయం వద్ద అగ్ని ప్రమాదం బాధితులకు విజయవాడ శ్రీనివాస ట్రాన్స్పోర్ట్ వారిచే రాత్రి తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద వ్యాపారం చేసుకునే వ్యాపారస్తులకు శ్రీనివాస్ ట్రాన్స్పోర్ట్ జి. రామ్మోహన్ రావు. వారి ఆర్థిక సహాయం 25 కేజీల రైస్ బ్యాగ్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైస్ బ్యాగ్ పొందినవారు సిహెచ్ పద్మ కె వెంకట రామమ్మ బి మాధవి బి రమ. కే ప్రసాద్ ఎన్ ఏసోబు ఎస్ సురేషు కే శ్రీను కే మేరీ జి వెంకటేశ్వర్లు సిహెచ్ లక్ష్మి డి జానకమ్మ డి రాజు డి శ్రీను లంక యశోదమ్మ పి మహేష్ ఎం చంద్రమౌళి తదితరులు అగ్నికి హాహుతైన బాధితులకు అందజేశారు.

జగ్గయ్యపేటలో దద్దరిల్లిన యువగళం సంఘీభావ పాదయాత్ర

విశాలాంధ్ర-జగ్గయ్యపేట: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రివర్యులు యువ నాయకులు నారా లోకేష్ యువ గళం పేరుతో కుప్పం నుంచి చేపట్టిన పాదయాత్రకు సంఘీభావంగా జగ్గయ్యపేట పట్టణంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ సుబ్బారావు, యువ నాయకులు, నెట్టెం శివరాం, ధనుంజయ (చినబాబు)ల ఆధ్వర్యంలో తిరుమలగిరిలోని వెంకటేశ్వరస్వామి వారి దేవాలయం వరకు పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ, మండల ,నియోజకవర్గ, జిల్లా ,రాష్ట్ర స్థాయి నాయకులు, మహిళలు, అభిమానులు, సానుభూతిపరులు,యువకులు పాల్గొన్నారు.

యూడీఏజెడ్ హెచ్ ఎక్స్8 వాటర్ బాటిల్స్ యాంటీ ఏజింగ్ ప్రయోజనాలతో ...

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సరికొత్త టెక్ 4.0 ఉత్పత్తి యూడీఏజెడ్ యొక్క ఎక్స్8 హైడ్రోజన్ వాటర్ బాటిల్స్కు కస్టమర్ల నుండి అద్భుతమైన స్పందన లభించింది . యూడీఏజెడ్ యొక్క ఎక్స్8 హైడ్రోజన్ వాటర్ బాటిల్స్ ద్వారా ఉత్పత్తి చేయబడిన హైడ్రోజన్ అధికంగా ఉండే నీరు యాంటీ ఏజింగ్ లక్షణాలను అందిస్తుంది. తదుపరి తరం ఎక్స్ 8 హైడ్రోజన్ వాటర్ బాటిల్స్ కొన్ని అద్భుతమైన ప్రయోజనాలను అందిస్తాయి : చర్మాన్ని మెరుగ్గా హైడ్రేట్ చేస్తుంది . వాపును తొలగిస్తుంది . రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది. శక్తి స్థాయిలను పునరుద్ధరిస్తుంది . అథ్లెటిక్ పనితీరును మెరుగుపరుస్తుంది . సెల్యులార్ ఆరోగ్యాన్ని పెంచుతుంది మెదడు కార్యకలాపాలను మెరుగుపరుస్తుంది.

ఐసీఓటీవై 2023లో కియాకు ప్రశంశలు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దేశంలోనే అతి వేగంగా పెరుగు తున్న కారు తయారీదారులలో ఒకటి కియా ఇండియా, ఐసీఓటీవై 2023లో గొప్ప విజయాలు సాధించింది. ఇండియన్ కార్ ఆఫ్ ది ఇయర్ 2023గా కియా కారెన్స్‌కు గౌరవం దక్కింది. కియా ఈవీ6 గ్రీన్ కార్ అవార్డ్ 2023ని ఐసీఓటీవైతో గెలుచుకుంది. దీనితో, ఒకే సంవత్సరంలో రెండు ఐసీఓటీవై అవార్డ్స్ గెలుపొందిన మొదటి బ్రాండ్ గా కియా గుర్తింపు పొందింది.

జీ తెలుగు సరిగమప ఛాంపియన్‌షిప్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): సరిగమప ది సింగింగ్ సూపర్ స్టార్ సూపర్ సక్సెస్తో మరింత ఉత్సాహంగా సరికొత్త సీజన్ స రి గ మ ప ఛాంపియన్షిప్తో తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది మీ జీ తెలుగు. ఈసారి స్పెషల్ ఏంటంటే.. కొత్త కంటెస్టెంట్స్ మధ్య కాకుండా ఇదివరకు సీజన్లలో గెలిచిన ఛాంపియన్స్ మధ్య ఈ ఛాంపియన్షిప్ టైటిల్కోసం పోటీ జరగబోతోంది. తెలుగు రాష్ట్రాల్లోని అత్యంత ప్రతిభావంతులైన గాయకులకు ప్రత్యేక వేదికను అందించాలనే లక్ష్యంతో ప్రారంభిస్తున్న సరిగమప ఛాంపియన్‌షిప్‌లో గత సీజన్‌లలోని విజేతలు, బెస్ట్ ఫెర్ఫామర్స్ ఆరుగురు చొప్పున నాలుగు జట్లుగా తలపడనున్నారు. జనవరి 29 నుండి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు కేవలం జీ తెలుగులో మాత్రమే.

నిరాశ్రయ కేంద్ర నిర్వాహణకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ కార్పొరేషన్‌కు చెందిన స్థానిక సితార సెంటర్ సొరంగం వద్ద ఉన్న నిరాశ్రయుల వసతి గృహ నిర్వాహణకు అనుభవం, ఆసక్తి, అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవాలని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం తెలిపారు. రిజిస్ట్రేషన్ అయిన ఎన్జీవో, సీఎస్ఓలు, నిరాశ్రయులు సమిష్టి సం ఘాలు, స్వయం సహాయక సంఘాలు లేదా స్వయం సహాయక సంఘాల సమాఖ్యలు లేదా ఉమెన్ అండ్ యూత్ కమ్యూనిటీ బేస్ట్ గ్రూప లు, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్‌లు, పబ్లిక్ లేదా ప్రైవేట్ సెక్టార్ కంపెనీలు లేదా అసోసియేషన్‌ల నుంచి నిర్దేశించిన నిబంధనల ప్రకారం నిరాశ్రయుల వసతి గృహాన్ని నిర్వహించేందుకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

ఆత్మవిశ్వాసమే విజయ సోపానం

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్) : ఎన్ని కష్టాలు, అడ్డంకులు ఎదురైనా ఆత్మవిశ్వాసాన్ని ఆయుధంగా చేసుకొని విద్యార్థులు శ్రమించాలని, అప్పుడే వారు కోరుకున్న లక్ష్యాన్ని సాధించడం సాధ్యమవుతుందని భౌతిక శాస్త్ర ఆచార్యులు ఉపద్రష్ట లక్ష్మణ సూరి అన్నారు. గాంధీనగర్‌లోని చిట్టూరి హైస్కూల్ వార్షికోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న లక్ష్మణ సూరి మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక విజ్ఞానం క్షణక్షణానికి మారుతోందని, ఇందుకు అనుగుణంగా విద్యార్థులు క్షణక్షణం శ్రమించాలని సూచించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ సుధారాణి వార్షిక నివేదిక సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కెపివి హిందూ హైస్కూల్స్ కమిటీ ఉపాధ్యక్షులు గ్రంధి విశ్వనాథ్, ఎస్‌కేపివి హిందూ హైస్కూల్స్ కమిటీ జనరల్ సెక్రటరీ గోపిశెట్టి మల్లయ్య, పాఠశాల సెక్రటరీ డాక్టర్ సామ మణికంఠ, కమిటీ కోశాధికారి గోళ్ల బాబా విజయ్ కుమార్, పాఠశాల విద్యా సలహాదారులు కావూరి ఓంకార నరసింహం పాల్గొన్నారు.

యువగళంతో జగన్ రెడ్డి గ్యాంగ్ వణుకుపుడుతోంది

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : లోకేష్ యువగళంతో జగన్ రెడ్డి గ్యాంగ్ కు వెన్నులో వణుకుపుడుతుందని తిరువూరు టిడిపి నాయకులు కారుమూరి సురేష్ ప్రకటనలో తెలిపారు. లోకేష్ యువగళంతో వైసిపి పాపాలు పండుతాయనే భయంతో అవాకులు చేవాకులు పేలుతున్నారన్నారు. రాష్ట్రాన్ని 20ఏళ్ళ వెనక్కి తీసుకు వెళ్ళి అప్పుల ఊబిలోకి నెట్టేశారని దుయ్యబట్టారు. టిడిపికి లభిస్తున్న ప్రజాధారణ చూసి భయపడ్డ జగన్‌రెడ్డి జి.వో 1 తీసుకొచ్చారన్నారు. అనాడు బ్రిటిష్ వారి చట్టాన్ని తలదన్నేలా జి.వో తీసుకొచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారన్నారు.

Publication
IN THE HIGH COURT OF JUDICATRE OF ANDHRA PRADESH AT AMARAVATHI
C.M.S.A. No. 25 of 2012

Between :
1.Kolipakula Durga Mahalakshmi (Died)
2. Kollipakula Bala Venkata Jagadish S/o K. Venkata Ramanaiah, aged about 56 yers, Occ: Business, R/o 9-63-80, Hameed Lane, Kothapet, Vijayawada, Krishna District and another ....Appellant/Appellant
AND
1) Jakka Sujatha W/o Srinivas, Hindu, Aged About 48 years, R/o Old MIG Plot No. 139/1, A.P.H.B Colon, Bhavanipuram, Vijayawada – 12 Krishna District .
2) Azeezunnisa W/o Mohd. Ali Khan,Muslim, aged about 48 years R/o old MIG Plot No: 139/1, A.P.H.B Colony, Bhanipuram, Vijayawada-12. Krishna Dt....Respondents/Respondents
Please take notice that the above C.M.S.A was filed against the orders dated. 22-07-2011 in A.S. No. 174/2008 in I.P. No. 43/2006 on the file of VII Addl. District & Sessions Judge: (Fast track Court) Vijayawada. The respondent Nos. 1 & 2 in the above C.M.S.A i.e. Jakka Sujatha W/o Srinivas, Azeezunnisa, W/o Mohd. Ali Khan described above is evading to receive the notices and as such the Hon'ble High Court ordered the summons through substitute service by making publication in Visalandhra, Vijayawada, Krishna District edition, News Paper on or before four weeks from 23.01.2023 and posted the matter to 20-02-2023. The respondent Nos. 1 & 2 Jakka Sujatha W/o Srinivas, Azeezunnisa, W/o Mohd. Ali Khan is required to attend the Hon'ble Court on or before next date of hearing either personally or through her counsel and file her objections if any, failing which the matter will be decided ex-parte.

C. Panini Somayaji
Advocate for Petitioner
date 27-01-2023